క్లుప్తంగా

దరఖాస్తుల ఆహ్వానం

దామెర: మండలంలోని ఒగ్లాపూర్ సమీపంలో గల మైనారిటీ గురుకుల పాఠశాలలో 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. 6వ తరగతిలో బీసీలకు 3, ఎస్సీలకు 1, ఎస్టీలకు 1, ఓసీలకు 2 సీట్లు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు శనివారం లోగా పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సోమవారం లక్కీడ్రా పద్ధతి ద్వారా విద్యార్థులను ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఆర్థిక సాయం అందజేత



దామెర: మండలంలోని పసరగొండ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ నల్లెల రాజబాబు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సూర్యట్రస్ట్ చైర్మన్ గజ్జి విష్ణురాజబాబు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రాజబాబు మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు రూ. 5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడిపల్లి సాంబయ్య, గజ్జి సూరయ్య, అమ్మ అశోక్, మేడిపల్లి కుమారస్వామి, ఐతే రాజు, కౌటం మోహన్, వడ్డెపల్లి సైలాన్, దామెర రంజిత్, నల్ల ప్రణయ్ ఉన్నారు.

నేడు నేత్ర వైద్య శిబిరం

శాయంపేట : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శరత్ మాక్సివిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు స్థానిక సర్పంచ్ కందగట్ల రవి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. శస్త్ర చికిత్స అవసరమైన వారిని గుర్తించి హనుమకొండలోని ఆస్పత్రిలో ఆరోగ్యశ్రీ పథకంలో చికిత్స అందించనున్నట్లు తెలిపారు. కంటి సమస్యలతో బాధపడుతున్న గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీఐని కలిసిన నాయకులు



దామెర: రూరల్ సీఐగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మల్లేష్‌యాదవ్‌ను మండల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఎంపీపీ కాగితాల శంకర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గండు రాము, మండల దళితబంధు చైర్మన్ గరిగె కృష్ణమూర్తి, యూత్ అధ్యక్షుడు మెంతుల రాజు, కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్‌అక్తర్, మాజీ సర్పంచ్‌లు దాడి మల్లయ్య, పున్నం సంపత్, బాబురావు, నవీన్ తదితరులు ఉన్నారు.

సీఐకి సన్మానం




ఆత్మకూరు: ఇటీవల సీఐగా బాధ్యతలు చేపట్టిన రవిరాజును ధర్మసమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పూరెళ్ల రమేష్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. మండల అధ్యక్షుడు మైదం రవి, నాయకులు సలీంపాషా, రాజు పాల్గొన్నారు.

నివాళి..

శాయంపేట : మండలంలోని మాందారిపేట గ్రామానికి చెందిన అల్లం రాజకొమురయ్య గురువారం రాత్రి ఒగ్లాపూర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా శుక్రవారం జరిగిన అంతిమయాత్రలో పెరిక సంఘం నాయకులు పాల్గొన్నారు. భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు సూరం రవీందర్, జిల్లా ఉపాధ్యక్షుడు కానుగంటి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణ, రాజమొగిలి, రవి, అశోక్, రమేష్, మొగిలి, సాంబయ్య తదితరులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

నియామకం..



ఎన్నికైన మధు

ఎల్కతుర్తి: భారతీయ జనతాపార్టీ మండల కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన పెరుగు మధును నియమించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు కడితాడి చిరంజీవి శుక్రవారం వెల్లడించారు. పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ ఎన్నో కార్యక్రమాలు చేసిన మధును గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన ఎంపీ బండి సంజయ్, జిల్లా అధ్యక్షురాలు రావుపద్మ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తిలకు మధు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందున క్షేత్రస్థాయి నుంచి కష్టపడి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వెల్లడించారు. నాయకులను, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం



పరకాల: అరెస్టయిన ఉద్యోగులు



శాయంపేట : అరెస్ట్ అయిన ఏఎన్ఎంలు, సిబ్బంది



కమలాపూర్ : అరెస్టయిన ఎన్‌హెచ్‌ఎం సిబ్బంది

పరకాల: తమ డిమాండ్లను నెరవేర్చాలని అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఏఎన్ఎంలతో పాటు వైద్య సిబ్బందిని అదుపులోకి తీసుకున్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా పోలీస్‌లు ముందస్తు అరెస్టులు చేయడం అన్యాయమని నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సరైనది కాదన్నారు.

శాయంపేట : మండల కేంద్రలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిధిలో పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంలను శుక్రవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. తమను రెగ్యులరైజ్ చేయడంతో పాటు పలు డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి బయలుదేరగా పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. దాదాపు మూడు గంటల అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. ఏఎన్ఎంలు సాంబలక్ష్మి, సునీత, స్వరూప, రజిని, నిర్మల, మమత, సారంగం, శ్రావణి, సిబ్బంది నిర్మల, సారంగం తదితరులు అరెస్టయిన వారిలో ఉన్నారు.

కమలాపూర్: సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, ఎలాంటి రాత పరీక్షలు లేకుండా సెకండ్ ఏఎన్ఎంలను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న కమలాపూర్, ఉప్పల్ పీహెచ్‌సీ పరిధిల్లోని రెండో ఏఎన్ఎంలను, నేషనల్ హెల్త్ మిషన్ సిబ్బందిని ఎస్సై సీమా ఫర్హీన్ ముందస్తు అరెస్ట్ చేశారు. అసెంబ్లీ ముట్టడికి అనుమతి లేదని మండలంలోని గూడూరు క్రాస్ రోడ్డు వద్ద తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. అరెస్టు చేసిన వారిపై కేసు నమోదు చేశామన్నారు. అనతరం తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు. అరెస్టయిన వారిలో పుల్ల జమున, పుల్ల లావణ్య, మేరుగు సరస్వతి, మొగిలిచెర్ల వనజ, మారెపల్లి దేవేంద్రమ్మ, పెర్క శశికళ, కుంట సరస్వతి, గొర్రె రజిత, డాటా ఎంట్రీ ఆపరేటర్ బోయిని సురేందర్‌తో పాటు రెండో ఏఎన్ఎంలు తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్మికుల ముందస్తు అరెస్టు



కమలాపూర్ : అరెస్టయిన జీపీ కార్మికులు



ఐనవోలు : అరెస్టయిన జీపీ ఉద్యోగ కార్మికులు

కమలాపూర్: తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇంటి ముట్టడి, ధర్నా కార్యక్రమానికి సిద్ధమైన మండలానికి చెందిన గ్రామ పంచాయతీ కార్మికులను శుక్రవారం ముందస్తు అరెస్టు చేసినట్లు ఎస్సై సీమా ఫర్హీన్ తెలిపారు. మండలానికి చెందిన 13 మంది జీపీ కార్మికులు మంత్రి ఇంటి ముట్టడి, ధర్నా చేసేందుకు వెళ్తున్నట్లు సమాచారం వచ్చిందన్నారు. దీంతో మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు పేర్కొన్నారు. పుల్ల రవీందర్, మాట్ల భాస్కర్, బండి చంద్రకళ, పుల్ల కుమార్, రామంచ లింగయ్య, అంకిల్ల పూలమ్మ, శనిగరపు స్వరూప, కుమ్మరి సరోజన, గాజుల బాబు, బుర్ర కుమారస్వామి, ఇసంపెల్లి అయిలయ్య, వెంగళ లక్ష్మణ్, వైనాల నరేష్ తదితరులు ఉన్నారు.

ఐనవోలు: నిర్బంధాలు, అరెస్టులతో కార్మికుల ఉద్యమాన్ని ఆపలేరని జీపీ ఉద్యోగ కార్మిక సంఘం జేఏసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట యాకయ్య అన్నారు. శుక్రవారం రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు చలో పాలకుర్తికి వెలుతున్న గ్రామ పంచాయతీ సిబ్బందిని అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని అన్నారు. పోలీస్‌లు ఉదయం 8 గంటలకు అరెస్టు చేసి సాయంత్రం వరకు స్టేషన్‌లో ఉంచారని ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్టయిన వారిలో మండల అధ్యక్షుడు కొత్తూరి ఏసోబు, నాయకులు కొండేటి రవి, బొక్కల సుఖేందర్, బరిగల చంద్రయ్య, బరిగల మల్లేశం, అల్లందాస్ రంజిత్, బరిగల పులమ్మ, బరిగల మణెమ్మ తదితరులు ఉన్నారు.

పోలీసులు అంకితభావంతో పనిచేయాలి



మొక్క నాటుతున్న డీసీపీ, ఏసీపీలు

ఆత్మకూరు: పోలీస్ సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ అన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో అందరినీ భాగస్వామ్యం చేయాలని సూచించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆయన సందర్శించి మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్ పరిధిలో కేసుల వివరాలు, పురోగతి తదితర అంశాలను అడిగితెలుసుకున్నారు. పోలీస్ సిబ్బంది ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. ఏసీపీ కిషోర్ కుమార్, సీఐ రవిరాజు, ఎస్సై ప్రసాద్, రాజేష్‌రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం



ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

ఎల్కతుర్తి: తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సర్పంచ్ కుడితాడి అనిత అన్నారు. మండలంలోని చింతపల్లిలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించడం వలన బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్త సుకినె మాలతి, ఎంపీటీసీ బొంకూరి రజితరవీందర్, ఉప సర్పంచ్ సంతాజీ, ఆశా వర్కర్ సౌందర్య, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్లు



ధర్మసాగర్(వేలేరు): వేలేరు మండల నూతన తహసీల్దార్‌గా కోమి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ సమ్మయ్య ఇతర జిల్లాకు బదిలీపై వెళ్లగా వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలో తహసీల్దార్‌గా పని చేసిన కోమి వేలేరు మండలానికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది స్వాగతం పలికారు.



నడికూడ: మండల తహసీల్దార్‌గా గుండాల నాగారాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన మహేందర్ మహబూబాబాద్ జిల్లాకు బదిలీ అయిన విషయం తెలిసిందే. కాగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాగరాజుకు రెవెన్యూ సిబ్బంది పూలబొకే అందించి స్వాగతం పలికారు.



ఐనవోలు: తహసీల్దార్‌గా సుభాషిణి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన బొనగాని రాజేష్ వరంగల్ జిల్లా నల్లబెల్లి బదిలీ అయిన విషయం తెలిసిందే. కాగా బాధ్యతలు చేపట్టిన సుభాషిణికి రెవెన్యూ కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

దామెర: మండల తహసీల్దార్‌గా జ్యోతివరలక్ష్మీదేవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన ఎండీ. రియాజుద్దీన్ గీసుకొండకు బదిలీకాగా, రాజన్న సిరిసిల్ల జిల్లాలో పనిచేసిన జ్యోతివరలక్ష్మీదేవిని దామెర మండలానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆమెకు నాయబ్ తహసీల్దార్ రామకృష్ణ, ఆర్ఐ భాస్కర్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది, వీఆర్ఏలు స్వాగతం పలికారు.



కమలాపూర్: మండల తహసీల్దార్‌గా పాలకుర్తి మాధవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు ఇక్కడ పనిచేసిన రాణి జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లగా, భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించిన మాధవిని కమలాపూర్ మండలానికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా ఆమెకు డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.



ఎల్కతుర్తి: భీమదేవరపల్లి తహసీల్దార్‌గా వెంకటభాస్కర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన హరికృష్ణను సిద్దిపేట జిల్లాకు బదిలీ చేయగా, హైదరాబాద్ టీఎస్ జెన్‌కోలో పనిచేస్తున్న వెంకటభాస్కర్‌ను భీమదేవరపల్లికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా వెంకటభాస్కర్‌కు రెవెన్యూ సిబ్బంది పూలబొకే అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలు ఎలాంటి భూ సమస్యలు ఉన్నా నేరుగా తహసీల్దార్ కార్యాలయానికి రావాలని సూచించారు చట్టాన్ని చేతులోకి తీసుకొవద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు.

సామాజిక సేవలో ముందుంటాం..



బస్‌పాసులు అందజేస్తున్న కుమారస్వామి

ధర్మసాగర్: సమాజంలోని అనాథలకు, పేదలకు, నిస్సహాయులకు సేవలందించడంలో ముందుంటామని వాకర్స్ ఇంటర్నేషనల్ 303 ఆర్‌సీ తడక కుమారస్వామి అన్నారు. మండలంలోని కరుణాపురంలో గల లిటిల్ ఫ్లవర్ డెఫ్ అండ్‌డం పాఠశాలలోని సుమారు 500 మంది విద్యార్థులకు మహాత్మ గాంధీ ఫెలోషిప్ (ఎంజీఎఫ్) ఆర్థిక సహకారంతో ఏడాది పాటు రాష్ట్రమంతా ఉచితంగా ప్రయాణించే బస్‌పాస్‌లను శుక్రవారం అందించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ అనాథలకు, పేదలకు, నిస్సహాయులకు సేవలందించడంలో తమ సంస్థ ఎల్లప్పుడు ముందుంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. బస్‌పాస్‌ల జారీకి సహకరించిన వరంగల్ ఆర్టీసీ ఒకటో డిపో మేనేజర్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎఫ్ కార్యదర్శి బూర రామచందర్, ఈసీ సభ్యులు ఉపేందర్‌రెడ్డి, చక్రపాణి, పీజేడబ్ల్యుఏ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు తక్కల్లపల్లి శ్రీనివాస్ రావు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సంతోష్, వీరన్న, మహేందర్, శ్యామ్, స్కూల్ ప్రిన్సిపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీసీ రుణాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి



మాట్లాడుతున్న నాంపెల్లి శ్రీనివాస్

ఐనవోలు: బీసీ రుణాల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు నాంపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం బీజేపీ అనుబంధ సంఘాల నాయకుల సమావేశం జరుగగా శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. ప్రజల ఆకాంక్షకు విరుద్ధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే పథకాలు ప్రవేశ పెడుతుందని మండిపడ్డారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కుల, మత, వర్గాల పేరుతో పథకాలు ప్రవేశపెట్టడం హేయమైన చర్య అన్నారు. ఇంత వరకూ ఏ ఒక్క పథకం పూర్తిస్థాయిలో అమలు కాలేదని అన్నారు. దళితబంధు ప్రకటించి దళితుల మధ్య చిచ్చుపెట్టారని, గిరిజన బంధు ప్రకటించి నెలలు గడుస్తున్న విధివిధానాలు ఖరారు చేయలేదన్నారు. ప్రస్తుతం ఓట్ల కోసమే బీసీ బంధు ప్రకటించి 55 శాతం పైగా ఉన్న బీసీలను అయోమయానికి గురిచేస్తున్నారని ఆరోపించారు. బీసీలో ఉన్న వృత్తిదారులందరికీ బీసీ బంధు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు దేవరకొండ అనిల్ కుమార్, జిల్లా కోశాధికారి బొల్లపెల్లి మహేష్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి సకినాల లింగయ్య, నాయకులు నాగరాజు, సందీప్, శ్రీనివాస్, రమణ, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరించొద్దు



మహా పడావ్ కార్యక్రమ వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖిలా వరంగల్: ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయొద్దని, కార్మికుల హక్కులను పరిరక్షించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్ డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 9, 10వ తేదీల్లో కలెక్టరేట్ల ఎదుట నిర్వహించే మహా పడావ్ కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్లను శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు ప్రకారం మహాపడావ్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఏఐటీయూసీ ప్రతినిధులు చెన్నకేశవులు, మునీశ్వరుడు, ఉప్పల రవి, గోవర్ధన్, జాన్‌పాల్, యాకోబ్, చంద్రిక, యాకయ్య, రాజు, చిరంజీవి, యోగానంద చారి, కుమార్, రమేష్, సుధీర్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఐనవోలు: మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామంలో యాదవ సంఘం, బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. రైతు రుణమాఫీ ప్రకటించడం హర్షించదగిన విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతుబీమా, రైతుబంధుతో పాటు రైతు రుణాలను మాఫీ చేయడం సంతోషకరమని అన్నారు. సీఎం కేసీఆర్‌ను రైతులు గుండెల్లో పెట్టుకుంటున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపొంది అధికారంలో రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు రాజారపు రాజుయాదవ్, ఎంపీటీసీ కడుదూరి రాజు, ఎఫ్ఎస్‌సీఎస్ డైరక్టర్ రాజారపు కుమార్, బీఆర్ఎస్ నాయకులు మజ్జిగ జైపాల్, మామిండ్ల సంపత్, తిరుపతి, కొట్టం రాజు, రాజిరెడ్డి, మజ్జిగ అశోక్, గూడ అనిల్, రంజిత్, రంజిత్, రైతులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇరువురిని కాపాడిన పోలీసులు

కాజీపేట: వడ్డెపల్లి రిజర్వాయర్‌లోకి దూకి ఆత్మహత్యకు యత్నించిన ఓ వివాహితను కాజీపేట పోలీసులతో పాటు స్థానిక యువకులు కాపాడి మెరుగైన వైద్య చికిత్స కోసం ఎంజీఎం ఆస్పత్రిలో చేర్పించిన సంఘటన శుక్రవారం సాయంత్రం జరిగింది. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం హనుమకొండ పట్టణానికి చెందిన రాచకొండ అర్చన (35) అనే మహిళ సాయంత్రం రిజర్వాయర్ కట్టపై నడుచుకుంటూ వెళ్తూ ఆకస్మాత్తుగా నీటిలోకి దూకింది. ఆ సమయంలో కట్టపై పెట్రోలింగ్‌లో ఉన్న సీఐ సార్ల రాజు.. నీటిలో దూకిన ఆ మహిళను చూసి అక్కడున్న యువకులతో పాటు పోలీసు సిబ్బందిని అప్రమత్తం చేశారు. వెంటనే యువకులు నీటిలోకి దూకి నీట మునిగిపోతున్న అర్చనను సీఐ రాజు సహాయంతో కాపాడి ఒడ్డుకు చేర్చారు. చికిత్స కోసం ఎంజీఎం ఆస్పత్రికి పోలీసు వాహనంలో తరలించారు. అర్చన ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు తెలియరాలేదని సీఐ రాజు తెలిపారు.

క్షతగాత్రుడిని రక్షించిన టీఎస్ఎస్పీ అధికారులు

మామునూరు: వరంగల్ హంటర్‌రోడ్డు సంతోషిమాత గుడి సమీపంలోని బొందివాగులో పేలుడు పదార్థం కారణంగా రెండు కాళ్లు కోల్పోయి విగతజీవిగా ఆర్తనాదాలు చేస్తున్న క్షతగాత్రుడిని శుక్రవారం అటుగా వెళ్తున్న టీఎస్ఎస్పీ 5వ బెటాలియన్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు జీ.కార్తీక్, రాంప్రసాద్.. తమ సిబ్బంది కుమారస్వామి, వెంకటేశ్వర్లు, అరుణ్‌కుమార్‌లతో కలిసి బొందివాగు నుంచి బయటకు తీశారు. అనంతరం, చికిత్స నిమిత్తం టీఎస్ఎస్పీ బెటాలియన్ వాహనంలో ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. ఈమేరకు వారిని 5వ బెటాలియన్ ఇన్‌చార్జ్ కమాండెంట్ సింధుశర్మ అభినందించారు.

ధ్వంసమైన రోడ్ల పరిశీలన



రోడ్లను పరిశీలిస్తున్న కమిషనర్

పరకాల: ఇటీవల కురిసిన భారీ వర్షానికి వచ్చిన వరదతో కొట్టుకుపోయిన రోడ్ల మరమ్మతుకు మున్సిపల్ పాలకవర్గం చర్యలు చేపట్టింది. ఎమ్మెల్యే ధర్మారెడ్డి ఆదేశానుసారం 9వ వార్డులోని శ్రీనివాసకాలనీ, మమతనగర్‌లో మున్సిపల్ కమిషనర్ శేషాంజనేయస్వామి పర్యటించారు. అలాగే పట్టణంలోని 5వ వార్డులో స్థానిక కౌన్సిలర్ గొర్రె స్రవంతి, మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, దళిత బంధు కమిటీ కన్వీనర్ సోదా రామకృష్ణ పర్యటించి వరదలకు కొట్టుకపోయిన రోడ్లను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు రాకుండా తక్షణమే రోడ్లకు మరమత్తులు చేపట్టనున్నట్లు ఈ సందర్భంగా వారు వెల్లడించారు.

సంక్షిప్తంగా

యాదవ గర్జనను విజయవంతం చేయాలి

కమలాపూర్: హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ఈ నెల 8వ తేదీన నిర్వహించతలపెట్టిన యాదవ గర్జనను విజయవంతం చేయాలని యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు పేరవేన కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలో యాదవ గర్జన వాల్‌పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ప్రతీ బడ్జెట్‌లో రూ.10 వేల కోట్లు కేటాయించాలని, 20 శాతం ఉన్న యాదవులకు అన్ని రాజకీయ పార్టీలు జనాభా ప్రాతిపదికన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, నామినేటెడ్ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎస్ఎస్‌టీ రిజర్వేషన్లు పునరుద్ధరించాలని, తక్షణమే రెండో విడత గొర్రెలు పంపిణీ చేయాలనే డిమాండ్లను సాధించేందుకు యాదవ గర్జన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. యాదవులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ నాయకులు మేకల రాములు యాదవ్, వంశీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రేపు క్రీడా పోటీలు

కమలాపూర్: కమలాపూర్ ఎడ్యుకేషనల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 6న (ఆదివారం) ఈటల నిషాంత్ స్మారక క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి రాంకిషన్‌రాజు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, ఎంజేపీ, కేజీబీవీ, తెలంగాణ మోడల్ స్కూళ్లలో 6 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మండల కేంద్రంలోని ఎంజేపీ బాలుర గురుకుల పాఠశాలలో అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు జరుగుతాయని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ క్రీడోత్సవాల్లో పాల్గొనాలని సూచించారు. మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలు, పీడీలు, పీఈటీలు, విద్యార్థులను క్రీడా పోటీల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని కోరారు.

గొర్రెల అపహరణ

దామెర: గొర్రెలు అపహరణకు గురయ్యాయి. ఈ ఘటన మండలంలోని తక్కళ్లపహాడ్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్సై ముత్యం రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం. గ్రామానికి చెందిన కొత్తపెల్లి గణేష్ గురువారం రాత్రి తన ఇంటి సమీపంలోని రేకుల షెడ్డుకు గొర్రెలను కట్టేసి అక్కడే నిద్రిస్తున్నారు. శుక్రవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు నిద్రిస్తున్న గణేష్‌పై మత్తుమందు చల్లి రెండు గొర్రెలను అపహరించారని తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. కాగా, తనను ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

సోదా రామకృష్ణకు కార్మికుల సన్మానం



పరకాల: భారత్ సఫాయి మజ్దూర్ సంఘ్ జాతీయ కార్యదర్శిగా ఎన్నికైన సోదా రామకృష్ణను మున్సిపల్ కార్మికులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ జవాన్‌లు మంద మహేశ్, సుదమల్ల సతీష్, ఓంటేరు నాగరాజు, కిషోర్, మంద మొగిళితో పాటు సఫాయి కార్మికులు పసుల సారయ్య, చెరుకు చంద్రమ్మ, మడికొండ ప్రమోద్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఐనవోలు: బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో లక్ష్మీనర్సింహ హాస్పిటల్ సౌజన్యంతో మండలంలోని పంథినిలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరిముళ్ల ప్రేమలత, డాక్టర్లు నిఖిత్, హర్షిత, పీఆర్‌ఓలు సుభాష్, పాషా, సిస్టర్లు కృష్ణవేణి, బాలవికాస సభ్యులు అనురాధ, స్వాతి పాల్గొన్నారు.